# మన చౌరాస్తా
తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 78 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శనివారం, 14 ఫిబ్రవరి 2026 | పేజీలు : 4


## ఆ ఇద్దరికీ.. ఒకే ఒక్కటి..


పి.నర్సింహులు


ఉల్లెంగుల మధు

జనగామ మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో ఆశ్చర్యకర ఫలితాలు వచ్చాయి. పట్టణంలోని ధర్మకంచ 13వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి పానుగంటి నర్సింహులు, 25వ వార్డులో ఉల్లెంగుల మధుకు ఒకే ఒక్క ఓటు రావడం గమనార్హం. నర్సింహులు, మధు తమ ఓటు తాము వేసుకున్నారనే చర్చలు సాగుతున్నాయి.




# బీఆర్ఎస్ కాంగ్రెస్

- జనగామలో ఢీ అంటే ఢీ
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటాపోటీ
- చెరి సమానంగా కౌన్సిలర్ సీట్లు
- కీలకమైన ఇండిపెండెంట్లు
- ముందే చెప్పిన 'మన చౌరాస్తా'









గెలుపొందిన ఇండిపెండెంట్ అభ్యర్థులు

జనగామ మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు ఢీ అంటే ఢీ అన్నట్లుగా ఉన్నాయి. ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు సరైన మెజార్టీలు రాకపోవడంతో స్వతంత్రులుగా నిలబడి విజయం సాధించిన అభ్యర్థులు చైర్మన్ ఎన్నికకు కీలకం కానున్నారు. జనగామ మున్సిపాలిటీలో మొత్తం 30 వార్డులు ఉండగా.. బీఆర్ఎస్ పార్టీ 13 స్థానాల్లో విజయం సాధించగా.. కాంగ్రెస్ 12 స్థానాలు, కాంగ్రెస్ మిత్రపక్షమైన సీపీఎం ఒక స్థానం గెలుచుకుంది. ఇక నాలుగు స్థానాల్లో ఇండిపెండెంట్లు విజయం సాధించారు. ప్రధాన పార్టీలకు చైర్మన్‌ను ఎన్నుకొనే స్థాయిలో అభ్యర్థులకు లేకపోవడంతో ఇండిపెండెంట్లను పార్టీలోకి లాగేందుకు ప్రయత్నాలు బేరసారాలు మొదలు పెట్టారు.

- ఉప్పలంచి నరేందర్, మన చౌరాస్తా, ఎడిటర్

## కమలం.. ధమాల్..!

- జనగామ మున్సిపాలిటీలో ఖాత తెరువని బీజేపీ
- అధి నాయకుల వైఫల్యమే అంటున్న కార్యకర్తలు
- జిల్లా అధ్యక్షుడి కోఆర్డినేషన్ కరువు



4



3 లో

## ప్రశాంతంగా కౌంటింగ్


# టగ్ ఆఫ్ వార్




# బీఆర్ఎస్ కాంగ్రెస్

- జనగామలో ఢీ అంటే ఢీ
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటాపోటీ
- చెరి సమానంగా కౌన్సిలర్ సీట్లు
- కీలకమైన ఇండిపెండెంట్లు
- ముందే చెప్పిన 'మన చౌరాస్తా'

చైర్మన్ బరిలో ఉన్న కౌన్సిలర్లు





గెలుపొందిన ఇండిపెండెంట్ అభ్యర్థులు

జనగామ మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు ఢీ అంటే ఢీ అన్నట్లుగా ఉన్నాయి. ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు సరైన మెజార్టీలు రాకపోవడంతో స్వతంత్రులుగా నిలబడి విజయం సాధించిన అభ్యర్థులు చైర్మన్ ఎన్నికకు కీలకం కానున్నారు. జనగామ మున్సిపాలిటీలో మొత్తం 30 వార్డులు ఉండగా.. బీఆర్ఎస్ పార్టీ 13 స్థానాల్లో విజయం సాధించగా.. కాంగ్రెస్ 12 స్థానాలు, కాంగ్రెస్ మిత్రపక్షమైన సీపీఎం ఒక స్థానం గెలుచుకుంది. ఇక నాలుగు స్థానాల్లో ఇండిపెండెంట్లు విజయం సాధించారు. ప్రధాన పార్టీలకు చైర్మన్‌ను ఎన్నుకొనే స్థాయిలో అభ్యర్థులకు లేకపోవడంతో ఇండిపెండెంట్లను పార్టీలోకి లాగేందుకు ప్రయత్నాలు బేరసారాలు మొదలు పెట్టారు.

*- ఉప్పలంచి నరేందర్, మన చౌరాస్తా, ఎడిటర్*

## గెలిచిన కౌన్సిలర్లు వీరే..

| వార్డు | పేరు | పార్టీ |
|---|---|---|
| 1 | సజ్జ దుర్గాప్రసాద్ | బీఆర్ఎస్ |
| 2 | రామగళ్ల విజయ్ | కాంగ్రెస్ |
| 3 | బూడిద జ్యోతి | సీపీఎం |
| 4 | మంత్రి సుమలత | కాంగ్రెస్ |
| 5 | మిద్దెపాక భాస్కర్ | ఇండిపెండెంట్ |
| 6 | బుక్క భరద్వాజ్ | కాంగ్రెస్ |
| 7 | సాజిద్ కమర్ | బీఆర్ఎస్ |
| 8 | సందుపట్ల మంజుల | ఇండిపెండెంట్ |
| 9 | గుడిగంటి వెన్నెల | బీఆర్ఎస్ |
| 10 | నిరటి రజిని | కాంగ్రెస్ |
| 11 | ఎనగందుల అనూష | బీఆర్ఎస్ |
| 12 | వంగ ఉమ | కాంగ్రెస్ |
| 13 | పానుగంటి సువార్త | బీఆర్ఎస్ |
| 14 | తిరువెల్లా అండాలు | కాంగ్రెస్ |
| 15 | మారబోయిన పాండు | ఇండిపెండెంట్ |
| 16 | కడమంచి సుశీల | కాంగ్రెస్ |
| 17 | ఉడుగుల కిష్టయ్య | బీఆర్ఎస్ |
| 18 | గోపగాని సుగుణాకర్ | బీఆర్ఎస్ |
| 19 | దోర్నాల అనిత | కాంగ్రెస్ |
| 20 | దామెర రాజు | బీఆర్ఎస్ |
| 21 | మామిడాల రజిత రాజు | బీఆర్ఎస్ |
| 22 | కడకంచి బాలమణి | కాంగ్రెస్ |
| 23 | భూష పర్వతాలు | ఇండిపెండెంట్ |
| 24 | గంగరబోయిన అనిత | బీఆర్ఎస్ |
| 25 | పాముకుంట్ల ప్రసాద్ | కాంగ్రెస్ |
| 26 | సేవెల్లి మధు | బీఆర్ఎస్ |
| 27 | చెంచారపు కరుణాకర్ రెడ్డి | కాంగ్రెస్ |
| 28 | మహమ్మద్ హఫీజ్ ఫాతిమా | బీఆర్ఎస్ |
| 29 | ముస్త్యాల మౌనిక | బీఆర్ఎస్ |
| 30 | ఆరుట్ల లోకమంతా రెడ్డి | కాంగ్రెస్ |

బీఆర్ఎస్ కౌన్సిలర్లు



కాంగ్రెస్ కౌన్సిలర్లు



# నాడు ఒకటి.. నేడు పది..

## ▪ ఉత్కంఠంగా సాగిన 13వ వార్డు కౌటింగ్

**జనగామ, మన చౌరాస్తా** : పట్టణంలో 13వ వార్డు ఎన్నికల కౌటింగ్ ఉత్కంఠ భరితంగా సాగింది. ఈ వార్డు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా మేడ శ్రీనివాస్ పోటీ చేయగా.. బీఆర్ఎస్ నుంచి పానుగంటి సువార్త ప్రవీణ్ బరిలో నిలిచారు. ఇద్దరు మధ్య హోరాహోరీ పోటీ సాగింది. మేడ శ్రీనివాస్‌కు 688 ఓట్లు రాగా సువార్తకు 698 ఓట్లు వచ్చాయి. కేవలం 10 ఓట్ల తేడాతో సువార్త విజయం సాధించారు. దీంతో ప్రత్యర్థి శ్రీనివాస్ రీకౌంటింగ్కు అప్పీల్ చేయడంతో అధికారులు మరో సారి కౌటింగ్ నిర్వహించారు. అయినా ఫలితం మారలేదు. దీంతో సువార్త విజయాన్ని అధికారులు ఖారరు చేశారు. గతంలో ఇదే వార్డు నుంచి సువార్త పోటీ చేసి ఒక్క ఓటుతో ఓటమి పాలయ్యారు. కొద్ది రోజుల కింద ప్రవీణ్ మృతి చెందించిన విషయం తెలిసిందే. నాడు సువార్తను ఓడించిన ప్రత్యర్థి అయిన మల్లిగారి చంద్రకళ



భర్త మల్లిగారి రాజు ప్రస్తుతం ప్రతిపాదకుడిగా ఆమెకు మద్దతు తెలిపి ఆమె గెలుపు కోసం కృషి చేయడం విశేషం.



# చైర్మన్ సీటే అడుగుతాం..

## ▪ 15వ వార్డు కౌన్సిలర్ పాండు

**జనగామ, మన చౌరాస్తా** : జనగామ మున్సిపల్ ఎన్నికల్లో ప్రధాన పార్టీలకు సమాన సీట్లు రావడంతో స్వతంత్రులు గెలిపిచిన కౌన్సిలర్లకు డిమాండ్ పెరిగింది. 16న జరిగే చైర్మన్ ఎన్నికలో వీరే కీలకం కానున్నారు. అయితే 15వ వార్డు నుంచి ఇండిపెండెంట్గా గెలుపొంది మారపాక పాండు కీలక వ్యాఖ్యలు చేశారు. స్వతంత్రుల మద్దతు కావాలంటే మాలోనే ఒకరి చైర్మన్ పీఠం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్టు ప్రకటించారు. అయితే స్వతంత్రులుగా గెలిచిన నలుగురిలో సందుపట్ల మంజుల (8వ వార్డు), భూష పర్వతాలు (23వ వార్డు) ఇద్దరు బీఆర్ఎస్ క్యాంపునకు వెళ్లినట్టు తెలుస్తోంది. మిగతా ఇద్దరు ఎటువైపు అడుగులు వేస్తారో చూడాల్సి ఉంది.












# ప్రశాంతంగా ఎన్నికల లెక్కింపు ప్రక్రియ

## ▪ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ, మన చౌరాస్తా** : జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు విజయవంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. స్టేషన్‌ఘన్‌పూర్ 18 వార్డులకు, జనగామ మున్సిపాలిటీలో 30 వార్డులకు జరిగిన ఎన్నికలు, కౌంటింగ్ సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుటకు కృషి చేసిన జిల్లా యంత్రాంగాన్ని కలెక్టర్ అభినందించారు. అలాగే ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సహకరించిన ప్రతి ఒక్కరికి కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. జనగామ మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు బీఈడీ కాలేజ్ హైదరాబాద్ రోడ్డు లో అలాగే స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల ఓట్ల లెక్కింపు పల్లగుట్ట క్రాస్ రోడ్డులో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల, కాలేజీలో ప్రశాంత జరిగింది. సాధారణ అబ్జర్వర్ నరసింహారెడ్డి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అలాగే అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్ కుమార్ పర్యవేక్షణలో కౌంటింగ్ పారదర్శంగా , నిష్పక్షపాతంగా ముగిసింది. ఓట్ల లెక్కింపు ప్రక్రియను సజావుగా నిర్వహించుటకు జనగామ మున్సిపాలిటీలో 30 టేబుల్స్ అలాగే స్టేషన్‌ఘన్‌పూర్‌లో 18 టేబుల్స్ ఏర్పాటు చేసి కౌంటింగ్ సూపర్ వైజర్లను, అసిస్టెంట్ కౌంటింగ్ సూపర్‌వైజర్లను నియమించారు. ఓట్ల లెక్కింపు పూర్తి అయిన అనంతరం గెలుపొందిన అభ్యర్థులకు అధికారులు ధ్రువపత్రాలను అందించారు. కౌంటింగ్ పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేసి, డీసీపీ రాజమహేంద్ర నాయక్ ఇతర ఉన్నత పోలీసు అధికారులు పర్యవేక్షించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తయిన అనంతరం బ్యాలెట్ బాక్స్ లను స్ట్రాంగ్ రూములలో భద్రపరిచారు.












# ములుగులో కాంగ్రెస్‌దేపై చేయి..







**ములుగు, మన చౌరాస్తా :** ములుగు కొత్త మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగింది. శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రి కళాశాల లో ములుగు కొత్త మున్సిపాల్టీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ పరిశీలించారు. గెలుపొందిన అభ్యర్థులకు సంబంధిత రిటర్నింగ్ అధికారులు ఎన్నికైనట్లు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. మొత్తం మూడు రౌండ్ లలో 20 వార్డుల ఫలితాలను అధికారులు వెల్లడించారు.

**ములుగు మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు**

1వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏ.పద్మ 270 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 2వ వార్డులో బి ఆర్ ఎస్ అభ్యర్థి కె లక్ష్మి 67 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు. 3వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓ.వసంత 212 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 4వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జి.పావని 67 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు. 5వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జి.దివ్య 99 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు. 6వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సి హెచ్ చంద్రకళ 8 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 7వ వార్డులో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి బి.సునీత 62 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 8వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎన్.స్వాతి 64 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 9వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి వాణి 40 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 10వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జి. సుస్మిత 211 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కే.నవీన్ 129 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 12వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి పోరిక రాజు 21 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 13వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సి హెచ్ సాంబయ్య 70 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 14వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షాహిన్ మీర్జా 161 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 15వ వార్డులో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి రేసోజు పద్మ 140 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 16వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ కుతుబుద్దీన్ 25 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 17వ వార్డు లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి భారత్ కుమార్ గోనెల 23 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు. 18వ వార్డు లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి బైకని అనూష 97 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు. 19వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొడల ఓం ప్రకాష్ 4 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు. 20వ వార్డులో బి జె పి పార్టీ అభ్యర్థి కొత్త సురేందర్ 38 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.

## పరకాల మున్సిపాలిటీ కాంగ్రెస్‌దే..

**పరకాల, మన చౌరాస్తా :** హన్మకొండ జిల్లా పరకాల మున్సిపాలిటీ ఎన్నికల కౌంటింగ్ శుక్రవారం నాడు ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 22 వార్డులు ఉండగా.. మెజార్టీ వార్డులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది.

**విజయం సాధించిన అభ్యర్థుల వివరాలు**

1 వార్డు దుబాసి వెంకటస్వామి (బిఆర్ఎస్), 2 బొచ్చు శ్యామల (బిఆర్ఎస్), 3 పోరండ్ల మౌనిక (కాంగ్రెస్), 4 ఏకు దివ్య (కాంగ్రెస్), 5 గొడుగు రజిత (బిఆర్ఎస్), 6 తుమ్మల రాణి( బిఆర్ఎస్), 7 పావుశెట్టి సునీల్ కుమార్ (కాంగ్రెస్), 8 నల్లెల కుమార్ (కాంగ్రెస్), 9 బెజ్జంకి పూర్ణచారి (బిజెపి ), 10 పసుల లావణ్య (కాంగ్రెస్), 11వ వార్డు గూడెల్లి సదన్ కుమార్ (కాంగ్రెస్), 12 ఆకుల లావణ్య (బిజెపి), 13 బొచ్చు మాధవీ లత (కాంగ్రెస్), 14 పడిదల దీప్తి (బి ఆర్ఎస్), 15 కుక్కల విజయ్ (బిజెపి), 16 బండి శ్రీధర్ (కాంగ్రెస్), 17 బొచ్చు సుభద్ర (కాంగ్రెస్), 18 రేగూరి కరుణ జైపాల్ రెడ్డి (బిఆర్ఎస్), 19 కొయ్యడ శ్రీనివాస్ (కాంగ్రెస్), 20 పాలకుర్తి శ్రీనివాస్ (కాంగ్రెస్), 21 సుధమల్ల రమేష్ (కాంగ్రెస్), 22 అల్లే దశరథం (కాంగ్రెస్). మెజార్టీ వార్డుల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీనే చైర్మన్ పీఠం దక్కించుకోనుంది.

## జనగామ మున్సిపాలిటీలో వాడిన కమలం!

- అధి నాయకుల వైఫల్యమే అంటున్న కార్యకర్తలు
- జిల్లా అధ్యక్షుడి కోఆర్డినేషన్ కరువు



**జనగామ, మన చౌరాస్తా :** జనగామ మున్సిపాలిటీలో 30 వార్డులు ఉండగా 26 వార్డుల్లో బీజేపీ అభ్యర్థులు బరిలో నిలిచారు. కానీ ఏ వార్డులో కూడా గట్టి పోటీ ఇచ్చిన దాఖలాలు లేవని పట్టణంలో చర్చ జరుగుతోంది. కేంద్రంలో అధికారంలో ఉన్నా.. మున్సిపాలిటీలో ఒక్క సీటు కూడా సంపాదించుకోలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 26 వార్డుల్లో రెండు వార్డులు గెలుస్తాయనే ధీమా ఉన్నా నాయకుడు లేపోవడం.. జిల్లా అధ్యక్షుడి కోఆర్డినేషన్ కరువవ్వడం వల్ల ఓడిపోయారని చర్చ జరుగుతోంది. ఇక 27వ వార్డు నుంచి పోటీకి దిగిన వారణాసి పవన్ శర్మ గెలుపు ఖాయమని ఇంటలీజెన్సీ వర్గాలు అంచనా వేసినా.. ఈ సీటులో అనూహ్యంగా కాంగ్రెస్ అభ్యర్థి చెంచారపు కరుణాకర్ రెడ్డి గెలుపొందారు. కరుణాకర్ రెడ్డికి 440 ఓట్లు రాగా.. పవన్ శర్మకు 335 ఓట్లతో రెండు స్థానంలో ఉన్నారు. ఇక బీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన జైన రమేశ్ మూడో స్థానానికి పరిమితమయ్యాడు.



# హస్తగతం

- మున్సిపల్ ఎన్నికల్లో సత్తాచాటిన కాంగ్రెస్
- మెజార్టీ మున్సిపాలిటీల్లో అభ్యర్థుల గెలుపు

**మన చౌరాస్తా, నెట్ వర్క్ :** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తాచాటింది. మొత్తం 116 మున్సిపాలిటీలలోని 2,582 వార్డుల్లో ఫలితాలు వెలువడ్డాయి. వీటిలో 1,347 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. దీంతో 64 మున్సిపాలిటీలను ఆ పార్టీ కైవసం చేసుకుంది. ఇక బీఆర్ఎస్ 717 వార్డుల్లో గెలుపొందింది. దాంతో 13 మున్సిపాలిటీలను ఆ పార్టీ దక్కించుకుంది. బీజేపీ 261 వార్డుల్లో గెలుపొందారు. స్వతంత్ర అభ్యర్థులు.. 256 వార్డుల్లో విజయం సాధించారు. 38 మున్సిపాలిటీల్లో మాత్రం ఏ పార్టీకి పూర్తి స్థాయి మెజార్టీ రాలేదు. దీంతో హంగ్ ఏర్పడింది. మహబూబ్‌నగర్ జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కైవసం చేసుకుంది. అలాగే జగిత్యాలలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి మద్దతుదారులు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచి అత్యధిక స్థానాల్లో విజయం సాధించడం గమనార్హం. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మున్సిపాలిటీలను తన ఖాతాల్లో వేసుకుంది. కేవలం రెండు మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేసింది. కేసముద్రంలో మాత్రం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నుంచి సమానంగా అభ్యర్థులు విజయం సాధించారు.

### ఉమ్మడి వరంగల్ జిల్లాలో..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మున్సిపాలిటీలను తన ఖాతాల్లో వేసుకుంది. కేవలం రెండు మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేసింది. కేసముద్రంలో మాత్రం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నుంచి సమానంగా అభ్యర్థులు విజయం సాధించారు.

**జనగామ ( 30 వార్డులు ) :** బీఆర్ఎస్ 13, కాంగ్రెస్ 12, సీపీఎం 1, బీజేపీ 0, ఇతరులు 4.

**స్టేషన్ ఘన్‌పూర్ ( 18 వార్డులు) :** కాంగ్రెస్ 13, బీఆర్ఎస్ 5, బీజేపీ 0, ఇతరులు 0.

**నర్సంపేట ( 30 వార్డులు) :** కాంగ్రెస్ 21, బీఆర్ఎస్ 6, బీజేపీ 1, ఇతరులు 2.

**వర్ధన్నపేట (12 వార్డులు) :** కాంగ్రెస్ 5, బీఆర్ఎస్ 6, బీజేపీ 0, ఇతరులు 1.

**పరకాల (22 వార్డులు) :** కాంగ్రెస్ 13, బీఆర్ఎస్ 6, బీజేపీ 3, ఇతరులు 0.

**డోర్నకల్ (15 వార్డులు) :** కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 4, బీజేపీ 0, ఇతరులు 0.

**కేసముద్రం (16 వార్డులు) :** కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 8.

**మహబూబాబాద్ (36 వార్డులు) :** కాంగ్రెస్ 13, బీఆర్ఎస్ 11, బీజేపీ 1, సీపీఐ 3, సీపీఎం 3, ఇతరులు 11.

**మరిపెడ (15 వార్డులు) :** కాంగ్రెస్ 9, బీఆర్ఎస్ 5, బీజేపీ 0, ఇతరులు 1.

**తొర్రూర్ (16 వార్డులు) :** కాంగ్రెస్ 7, బీఆర్ఎస్ 9, బీజేపీ 0, ఇతరులు 0.

**భూపాలపల్లి ( 30 వార్డులు) :** కాంగ్రెస్ 16, బీఆర్ఎస్ 10, బీజేపీ 2, ఇతరులు 2.

Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**